# Huge demand for Puravankara Provident Sunworth

Publication: Andhra Jyoti, Edition: Bangalore, Reporter: Bureau, Published Dt.: 14 Jan 2013, Page No.: 8

## పురవంకర ప్రావిడెంట్ సన్‌వర్త్‌కు భారీ డిమాండ్



కౌంటర్ వద్ద రద్దీ..

**ఆంధ్రజ్యోతి, బెంగళూరు** : ప్రఖ్యాత నిర్మాణ రంగ సంస్థ హౌసింగ్ లిమిటెడ్ నగరంలో చేపట్టిన భారతదేశపు అతిపెద్ద రెసిడెన్షియల్ టౌన్‌షిప్ ప్రాజెక్ట్ ప్రావిడెంట్ సన్‌వర్త్ లాంఛనంగా ప్రారంభమైంది. ఇప్పటికే 400కుపైగా ప్లాట్లు ముందస్తుగా బుక్ కావడం తమను ఆశ్చర్య పరుస్తోందని సంస్థ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఆశిష్ పురవంకర నగరంలో మీడియాకు చెప్పారు. ఈ మొత్తం ప్రాజెక్టులో దాదాపు 6 వేల అపార్ట్‌మెంట్లు ఉంటాయన్నారు. 60 ఎకరాల సువిశాల స్థలంలో 6మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు సిద్ధం కానుందని చెప్పారు.

మొదటిదశలో 1440 అపార్ట్‌మెంట్లు సిద్ధం చేస్తామన్నారు. మొత్తం 5 దశల్లో సాగే ఈ ప్రాజెక్టు ఐదేళ్ళలో పూర్తి కానుందని చెప్పారు. 2008లో ప్రారంభమైన పురవంకర ప్రావిడెంట్ బ్రాండ్ పేరు అనతికాలంలోనే బహుళ ప్రజాదరణ పొందిందన్నారు. ప్రస్తుతం ఢిల్లీతో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో పలు ప్రాజెక్టులు ప్రగతిపథంలో ఉన్నాయన్నారు.